-మిగతా 2లో

నాగర్ కర్నూల్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) : నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన 151 సర్పంచులు, 1326 వార్డు మెంబర్ల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా ఎన్నికల అథారిటీ, కలెక్టర్ బాదావత్ సంతోష్ తాడూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తాడూరు గ్రామ సర్పంచ్, 12 వార్డులకు సంబంధించిన రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో చేపడుతున్న నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ఆరా తీసి, ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించాల్సిన గ్రామపంచాయతీ ల సర్పంచులు వార్డు సభ్యుల స్థానాలకు డిసెంబర్ 11న ఎన్నికలునిర్వహించ

-మిగతా 2లో

మజీద్ మరియు వక్ఫ్ – ఎ – రహెమానియా ఈద్గా నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "దేవుడిని ప్రార్థించే చోట అందరికీ అవకాశం ఉండాలి. అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా సాగాలి," అన్నారు. జామియా మజీద్ అభివృద్ధి కోసం రూ. 1.50 కోట్లు, ఈద్గా అభివృద్ధికి మరో రూ. 1.50 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ప్రార్థనా స్థలాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక వాతావరణం



# ఓటు హక్కు వినియోగంలో టెక్నాలజీ తోడుగా టీ-పోల్ యాప్ ను ఉపయోగించండి!

## ఓటర్ల సౌలభ్యం కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం అందించిన అవకాశం

మహబూబ్ నగర్ నవంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) గామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల సౌలభ్యం కోసం అందుబాటులోకి తెచ్చిన టీ-పోల్ మొబైల్ యాప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. టీ-పోల్ యాప్ ద్వారా ఓటర్లు తమ పేరు ఓటరు జాబితాలో వుందో లేదో, అలాగే తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రానికి చెందినదో తెలుసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా యాప్ ద్వారా ఓటరు స్లిప్‌ను నేరుగా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కూడా కల్పించబడిందని చెప్పారు.



స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు లేదా సమాచారం ఉంటే వాటిని కూడా యాప్ ద్వారానే అందజేయవచ్చని ఆయన అన్నారు. అందిన ఫిర్యాదులు సంబంధిత ఎం.పీ.డీ.ఓలకు చేరుతాయి మరియు వాటిని తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకుంటారని కలెక్టర్ వివరించారు. టీ-పోల్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు.


# ఎన్నికల భద్రతపై ఎస్పీ ఫోకస్

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక సమీక్ష

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ పటిష్ట ఏర్పాట్లలో భాగంగా, నామినేషన్ కేంద్రాలు మరియు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎస్పీ దరావత్ జానకి శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు.



వార్త మెయిన్ పేజీలో..



# అధికార అహంకార గర్జన

జడ్చర్ల పోలీసులపై కాంగ్రెస్ నేతల దౌర్జన్యం

కాంగ్రెస్ పాలనలో " పోలీసులు" కూడా భయపడే రోజులు వచ్చాయి

కాంగ్రెస్ రాజ్యంలో పోలీసుల దౌర్భాగ్యం!

నాయకుల చేతుల్లో శాంతిభద్రతలు తారుమారు : మాజీ మంత్రి డా.లక్ష్మారెడ్డి విమర్శలు

వార్త మెయిన్ పేజీలో..

# సమయము లేదు మిత్రమా..

మాట్లాడదామా.. నిలబడదామా..

సర్పంచ్ ఎన్నికలపై రెబల్స్ అల్టిమేటం..

అభ్యర్థులపై ఫోకస్ పెట్టని కాంగ్రెస్, బిఆర్ఎస్,

నామినేషన్లకు ఐదు రోజులు మాత్రమే..

రంగంలోకి రాని ఎమ్మెల్యే.. మాజీ ఎమ్మెల్యే..

సమయం లేదు మిత్రమా..... నామినేషన్లకు పొద్దెక్కితే ఐదు రోజులు మాత్రమే..... మాట్లాడదామా.... పోటీలో నిలబడదామా..... తేల్చుకోవాలని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలోని రెబల్స్ నాయకులు దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మధు-సూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిలకు అల్టిమేటం ఇస్తున్నారు. అడ్డాకుల మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో ఇరు పార్టీలలో పోటీ ఎక్కువ కావడంతో పాటు రెబల్స్ బెడద కూడా చాలా తీవ్రంగా ఉంది. ఇప్పటివరకు బిఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీలు బలపరిచిన అభ్యర్థులు ఎవరని నిర్ణయించలేదు. కనీసం సమావేశాలు సైతం ఏర్పాటు చేయలేదు. దీంతో చివరి నిమిషంలో పార్టీలలో రెబల్స్ ఎక్కువ మంది పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన తర్వాత అభ్యర్థులను ప్రకటిస్తే వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని చాలామంది అభిప్రాయపడుతున్నారు.

వార్త 2లో..



అడ్డాకుల, నవంబర్ 28 (ప్రజాజ్యోతి)

# తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేసే దీక్షా దివస్

## - కేసీఆర్ ఆమరణ దీక్షే తెలంగాణకు మార్గదర్శక అగ్ని : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

మహబూబ్ నగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో) తెలంగాణ కోసం దశాబ్దాల పాటు సాగిన రాజీలేని పోరాటంలో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష చారిత్రాత్మక మలుపు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా. సి. లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శని వారం జరగనున్న దీక్షా దివస్ కార్యక్రమం కోసం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, అమరవీరుల స్థూపం, బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "తెలంగాణ రాష్ట్రం కేవలం రాజకీయ నిర్ణయం కాదు%ౌ% అది తెలంగాణ ప్రజల నిబద్ధత, త్యాగం, నిరసనలు, అమరవీరుల రక్తపు ధర. కేసీఆర్ గారి నిరాహార దీక్ష ప్రజల్లో జ్వాలలు రాజేసి, ఉద్యమానికి కొత్త ఊపు తీసుకువచ్చింది" అన్నారు. జిల్లా నలుమూలల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. "మన చరిత్రను, మన



పోరాటాలను, అమరవీరులను గుర్తు చేసుకునే రోజు ఇది. ఈ తెలంగాణ అభివృద్ధి, స్వాభిమాన తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాన్ని మరువకూడదు" అని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పునరుద్ఘాటించారు. దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయని తెలిపారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ మఖ్తల్ పాఠశాలలో సేవ్ నేచర్ పోస్టర్లు విడుదల







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** చేతి సంచితో మార్కెట్ కు వెల్లడం, స్టీల్ వాటర్ బాటిల్స్ లంచ్ బాక్స్ ఉపయోగించడం విద్యార్థులు అలవాటు చేసుకోవాలి,పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం ఇంటి ఆవరణలో చిన్న చిన్న ముక్కలు పెంచడం వంటి బాధ్యతలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రధానాచార్యులు కుర్మయ్య తెలిపారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ మఖ్తల్ పాఠశాలలో తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ మరియు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్ మెంట్ అనే అంశానికి సంబంధించిన పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. దాంట్లో భాగంగా పాఠశాల ప్రధానాచార్యులు కుర్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్లాస్టిక్ లంచ్ బాక్స్ , వాటర్ బాటిల్స్ ఉపయోగించకూడదని వాటికి బదులుగా స్టీల్ వస్తువులు వాడాలని తెలిపారు. అదేవిధంగా మార్కెట్ వెళ్ళినప్పుడు ఖచ్చితంగా చేతి సంచిని వాడాలని తెలిపారు. ప్లాస్టిక్ తో ప్రాణాంతక వ్యాధులు వస్తాయని వాటిని నిరోధించడం ద్వారా మాత్రమే అందరి భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. విద్యార్థులు తమ ఇంటి ఆవరణలో చిన్న చిన్న మొక్కలను పెంచడం మరియు చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవడం చెత్తబుట్టలు ఉపయోగించడం వంటివి అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ఇంటికి వచ్చిన అతిథులకు బంధువులకు స్టీలు గ్లాసులలోనే తేనీరు,లేదా పానీయాలు ఇవ్వాలని ప్లాస్టిక్ గ్లాసులను ప్లేటులను పూర్తిగా ఉపయోగించకుండా ఉండేలా యోజన చేసుకోవాలని అన్నారు. ఆరుబయట చెత్త కాల్చడం వలన గాలి కాలుష్యం అవుతుందని అలా చేయకుండా తడిచెత్త పొడి చెత్త వేరుగా చేసి చెత్తవాహనలలో వేయడం లేదా మొక్కలకు ఎరువుగా వేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శ్రీనివాస్ ,గోపాల్ రెడ్డి , సరస్వతీ , జయశ్రీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుడి
# కుటుంబానికి మిత్రులు ఆర్థిక సహాయం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** తమతో పాటు కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు బండారి కురుమూర్తి అనే వ్యక్తి అనారోగ్య కారణంగా మృతి చెందడంతో తమ స్నేహితుడి కుటుంబానికి ఏ విధంగానైనా అండగా నిలవాలన్న ఉద్దేశంతో చిన్ననాటి మిత్రులు స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. గత కొన్ని రోజుల క్రితం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణానికి చెందిన బండారి కురుమూర్తి వ్యక్తి అనారోగ్య కారణంతో మృతి చెందాడు. తమతో పాటు కలిసి చదువుకున్న మిత్రుడు అనారోగ్య కారణంగా చనిపోవడం వల్ల ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల - 2008 బ్యాచ్ మిత్రబృందం 33,000 ఆర్థిక సహాయం చేసి స్నేహానికి మించింది మరొకటి లేదు లేదు అని అందరికీ ఆదర్శంగా నిలిచారు.

## నేటి దీక్షా దివస్‌ను
# విజయవంతం చేయండి: మాజీ ఎమ్మెల్యే చిట్టెం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు నేడు నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరగనున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మఖ్తల్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో నాడు ప్రాణాలను లెక్క చేయకుండా చేపట్టిన దీక్ష రోజు నవంబర్-29-2009ని దీక్షా-దివస్ గా పిలుచుకుంటామని మాజీ ఎమ్మెల్యే అన్నారు. కేసీఆర్ పోరాట స్ఫూర్తికి నిదర్శనం ఈ దీక్ష-దివస్ అని ఆయన పేర్కొన్నారు. నాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకమైన రోజు కాబట్టి నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 29న శనివారం రోజు ఉదయం 10:00 గంటలకు జరిగే దీక్ష-దివస్ కార్యక్రమనికి మఖ్తల్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు,మండల అధ్యక్షుడు,మాజీ మున్సిపాలిటీ కౌన్సర్లు, మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు, మాజీ సింగిల్విండో చైర్మన్లు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ దీక్ష-దివస్ కార్యక్రమన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జ్యోతిరావ్ పూలేకు పుడమి
# ఫౌండేషన్ సభ్యులు ఘనంగా నివాళులు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** మహాత్మ జ్యోతిబా పూలే 135 వర్ధంతి సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి పూలే చౌరస్తాలో పుడమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పుడమి ఫౌండేషన్ చైర్మన్ జె వెంకటపతిరాజు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే 110 సంవత్సరాల క్రితమే సత్యశోధ సమాజ్ అనే సంస్థను స్థాపించి పేద,అట్టడుగు ప్రజల కోసం విద్యను అందించి సామాజిక చైతన్య%శీ% తీసుకురావడం జరిగింది. వాళ్ల కృషి,పోరాట ఫలితమే ఈరోజు మనం సామాజిక స్పృహతో చైతన్యం కావడం జరిగింది. మన అందరి ఇష్ట దైవంగా భావించే మహారాష్ట్రకు చెందిన చత్రపతి శివాజీ మహారాజ్ చనిపోయినప్పటికి కూడా ఆయన సమాధి ఎక్కడుందో ఎవరికి తెలియనప్పుడు మహాత్మ జ్యోతిబాపూలే ఛత్రపతి శివాజీ మహారాజ్ చనిపోయిన ప్రదేశం కనుక్కోవడం జరిగింది. ప్రతి ఒక్కరూ మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే ఆశయంతో ముందుకు కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుడమి ఫౌండేషన్ చైర్మన్ జె వెంకటపతిరాజు ఉపాధ్యక్షులు రవి, ఈసీ నెంబర్ ప్యాట పవన్,నాగేష్ టీచర్, నాగేష్. నాయ-ఎమ్ పాషా. తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి

- డిసెంబర్ 1న మఖ్తల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** డిసెంబర్ 1న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయుటకు మఖ్తల్ పట్టణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మఖ్తల్ టూ నారాయణపేట జిల్లా కేంద్రానికి బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయుటకు డిసెంబర్ 1వ తేదీన మఖ్తల్ కు విచ్చేయుచున్నందున మఖ్తల్ పట్టణంలోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మైదానంలో హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలాన్ని,సీఎం భారీ బహిరంగ సభ వేదిక ఏర్పాట్లను రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పర్యవేక్షించారు.

# సమయము లేదు మిత్రమా.. మాట్లాడదామా.. నిలబడదామా..

సర్పంచ్ ఎన్నికలపై రెబల్స్ అల్టిమేటం
అభ్యర్థులపై ఫోకస్ పెట్టని కాంగ్రెస్, బిఆర్ఎస్,
నామినేషన్లకు ఐదు రోజులు మాత్రమే
రంగంలోకి రాని ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే



**అడ్డాకుల, నవంబర్ 28 (ప్రజాజ్యోతి)** సమయం లేదు మిత్రమా..... నామినేషన్లకు పొద్దెక్కితే ఐదు రోజులు మాత్రమే..... మాట్లాడదామా..... పోటీలో నిలబడదామా..... తేల్చుకోవాలని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలోని రెబల్స్ నాయకులు దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిలకు అల్టిమేటం ఇస్తున్నారు. అడ్డాకుల మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో ఇరు పార్టీలలో పోటీ ఎక్కువ కావడంతో పాటు రెబల్స్ బెడద కూడా చాలా తీవ్రంగా ఉంది. ఇప్పటివరకు బిఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీలు బలపరిచిన అభ్యర్థులు ఎవరని నిర్ణయించలేదు. కనీసం సమావేశాలు సైతం ఏర్పాటు చేయలేదు. దీంతో చివరి నిమిషంలో పార్టీలలో రెబల్స్ ఎక్కువ మంది పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన తర్వాత అభ్యర్థులను ప్రకటిస్తే వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని చాలామంది అభిప్రాయపడుతున్నారు. అడ్డాకుల సర్పంచ్ స్థానం జనరల్ కావడంతో కాంగ్రెస్ పార్టీ నుండి ఐదు మంది పోటీలో నిలబడుతున్నట్లు తెలిసింది. బీసీ వర్గానికి చెందిన ఇద్దరు, మైనార్టీ వర్గానికి చెందిన ఒకరు, రెడ్డి వర్గానికి చెందిన ఇద్దరు ఎన్నికల బరిలో ఉంటారని తెలిసింది. బిఆర్ఎస్ పార్టీ నుండి ఇంతవరకు ఏ సామాజిక వర్గానికి చెందిన ఎంతమంది బరిలో ఉంటారో తెలియటం లేదు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ఉంటుందని, నిలబడ్డ అన్ని స్థానాలలో తమ అభ్యర్థులు గెలుస్తారని కార్యకర్తలు చాలా జోష్ గా కనిపిస్తున్నారు. ఉప ఎన్నికలలో ఓటమి, పై స్థాయి నాయకులు కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడం, సర్పంచ్ ఎన్నికలలో నిలబడితే గెలుస్తామో, ఓటమి చెందుతామో, పై స్థాయి నాయకులు గ్రామాల్లో తిరిగి తమకు సపోర్ట్ చేస్తారో, లేదో అన్న సంక్లిష్ట పరిస్థితిలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు. ఇప్పటికైనా ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు, నాయకులతో, సమావేశాలు నిర్వహించి, సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని, రెబల్స్ అభ్యర్థులతో పార్టీ నష్టపోయే ప్రమాదం ఉందని, రెబల్స్ అభ్యర్థులను సైతం సమావేశాలకు ఆహ్వానించి సాధ్యమైనంత వరకు పార్టీ తరఫున ఒకే అభ్యర్థిని నిలబెట్టి గెలిపించుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని ఇరుపార్టీల కార్యకర్తలు కోరుతున్నారు.

# జ్యోతిరావ్ పూలే ఆశయాలను అనుసరించినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు

– రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** సంఘసంస్కర్త మహిళ అభ్యుదయాలకు పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావ్ పూలేకు పూలదండలు వేసి నివాళులర్పించడం కాదు ఆయన ఆయన ఆశయాలను అనుసరించినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళులు అర్పించిన వాళ్లు అవుతారని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతి రావ్ పూలే 135 వ వర్ధంతి సందర్భంగా నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మా జ్యోతి రావ్ పూలే వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హాజరై మహాత్మా జ్యోతి రావ్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ అణచివేతకు గురైన బడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడి తన జీవితాన్ని అంకితం చేశారు. వారికి సాధికారత కల్పించడంలో ఎంతో కృషిచేసిన సామాజిక సంస్కర్త, విద్యావేత్త పూలే మహిళ విద్య కోసం ఎనలేని కృషి చేసి స్త్రీలు సమానత్వం పొందాలంటే విద్య తప్పనిసరి అని విశ్వసించిన మహనీయుడు జ్యోతిబాపూలే అని ఆయన అన్నారు. ఇంతటి మహోన్నతమైన వ్యక్తి భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు గురువులుగా వ్యవహరించారన్నారు. జ్యోతిబాపూలే మూఢనమ్మకాలను కాదని మహిళలకు చదువూకుంటే కుటుంబము దేశము అభివృద్ధి మార్గంలో పయనిస్తుందని. సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు పూలే అని అన్నారు. మహిళా చదువుల కోసం తన భార్యనే ఉపాధ్యాయులుగా నియమించి ఆడవారికి చదువు చెప్పడానికి పాటుబడిన వ్యక్తి అని వారి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చిన గౌరవం నివాళులు అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు వెంకట్రాంరెడ్డి, గోవిందరాజు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, బోయ వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మణ్, గోవర్ధన్, మల్లేపల్లి రవికుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ డాక్టర్ వినీత్





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** డిసెంబర్ 1న నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ భద్రతా ఏర్పాట్లను పోలీసు అధికారులు,మున్సిపల్ అధికారులతో కలసి పరిశీలించి సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మక్తల్ పట్టణ కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మైదానంలో పబ్లిక్ మీటింగ్ సమావేశ స్థలం,హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి, బందోబస్తుకు సంబంధించిన రూట్ మ్యాప్ ఏర్పాటు చేయాలని, బందోబస్తు ను సెక్టార్లుగా విభజించి తగిన భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు. సమావేశ స్థలంలో ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయబడుతుందని చెప్పారు. మీటింగ్ స్థలంలో, ఎలిప్యాడ్ స్థలం వద్ద బరికెట్స్ తదితర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా పోలీసుతో పాటు ఇతర జిల్లాల నుండి వచ్చే పోలీసు ఫోర్స్ తో బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. పార్కింగ్ ప్రాంతాలను ప్రజలు, వీఐపీల వాహనాల కోసం విడివిడిగా గుర్తించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ట్రాఫిక్ ప్లాన్ అమలు చేస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు డిఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ రామ్ లాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిద్ధతపై కలెక్టర్ దృష్టి నామినేషన్ల కేంద్రాలు, కొనుగోలు కేంద్రాలపై అకస్మిక పర్యటన

– సదుపాయాలు సరిచూడండి, తప్పులు చోటు చేసుకోకూడదు: కలెక్టర్ ఆదేశాలు



**మహబూబ్ నగర్ నవంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )** తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి అకస్మాత్తుగా సందర్శించారు. రాజాపూర్, తిరుమలాపూర్ పంచాయతీ కార్యాలయాల్లో నడుస్తున్న నామినేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్ ఏర్పాటు, సిబ్బంది లభ్యత, భద్రతా ఏర్పాట్లు, నోటీసు బోర్డులను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దరఖాస్తు పత్రాలు తీసుకున్న వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, దాఖలైన నామినేషన్ల వివరాలు సకాలంలో జిల్లా కేంద్రానికి పంపించాలని సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరగాలంటే ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శనలో భాగంగా పక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని కూడా పరిశీలించిన కలెక్టర్, గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం సమయానికి అందించాలని సూచించారు.

**వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో పరిస్థితుల పరిశీలన**

రాజాపూర్ మండలంలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. చెన్నవెల్లి గ్రామంలోని ఐకేపీ వరి కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి తీసుకుంటున్న ధాన్యం తేమశాతం తనిఖీలు జరిగాయా, రికార్డులు సక్రమంగా నమోదు అవుతున్నాయా అని పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాయిదా వేయకుండా వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. తిరుమలాపూర్‌లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, రైతులతో మాట్లాడి అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మొక్కజొన్న నాణ్యత, తేమశాతం తనిఖీలు మరియు ఆన్లైన్ రికార్డుల నమోదు సక్రమంగా జరుగుతున్నాయా అని పరిశీలించారు.రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండాలని, పంట నిల్వ లేదా రవాణాలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఆ తరువాత తిరుమలాపూర్ గ్రామంలో పెన్షన్ కేంద్రాన్ని సందర్శించి, వృద్ధులు మరియు వికలాంగులు పెన్షన్ పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో కలెక్టర్ తో పాటు మండల అధికారులు పాల్గొన్నారు.

## దీక్ష దివస్ కార్యక్రమానికి నేతలందరూ హాజరుకావాలని పిలుపు

– బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్

**దామరగిద్ద నవంబర్ 28(ప్రజాజ్యోతి):** నారాయణపేట జిల్లా సింగారం ఎక్స్ రోడ్ సమీపంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటలకు దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి దామరగిద్ద మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీనియర్ నేతలు అధ్యక్షులు కార్యదర్శులు ముఖ్య నాయకులు సోషల్ మీడియా సభ్యులు కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## దివ్యాంగుల ధైర్యమే నిజమైన విజయం

– దివ్యాంగుల జిల్లా స్థాయి క్రీడాపోటీలు



**మహబూబ్ నగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో):** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం –2025ను పురస్కరించుకుని, శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో జిల్లా స్థాయి క్రీడా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా క్రీడలు, యువజన అధికారి శ్రీనివాస్, జిల్లా మహిళా%–%శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం హాజరై జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా 18 ఏళ్ల లోపు (జూనియర్లు), 18 నుండి 54 ఏళ్ల లోపు (సీనియర్లు) వర్గాలకు వేర్వేరు క్రీడా పోటీలు నిర్వహించారు. షాట్‌పుట్, రన్నింగ్, చెస్, క్యారమ్ వంటి విభాగాల్లో పోటీలు జరగగా, జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల నుండి అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ క్రీడలు దివ్యాంగులలో ఆత్మవిశ్వాసం పెంచడం, సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి వై. జరీనా బేగం కీలక పాత్ర పోషించారు.

# నామినేషన్ల స్వీకరణ పటిష్టంగా చేపట్టాలి

- పొరపాట్లకు తావివ్వకండి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియతంగా, నిష్పాక్షికంగా జరిగేలా చూడాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం
- జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్





**నాగర్ కర్నూల్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రెండవ సాధారణ ఎన్నికల నేపద్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ స్వీకరణల ప్రక్రియ ఎన్ని కల సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల రెండవ రోజైన శుక్రవారం తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి, తెలకపల్లి క్లస్టర్లలో కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలకపల్లి క్లస్టర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలకపల్లి, రాకొండ, రామ్ రెడ్డి పల్లి, కమ్మ రెడ్డి పల్లి దాసు పల్లి, గౌరెడ్డిపల్లి క్లస్టర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో గౌరెడ్డిపల్లి, లక్నారం, గోలగుండం, గట్టునెల్లికుదురు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులను నామినేషన్ ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రం ముందు ఫోటోతో ఓటర్ల జాబిదా అదే విధంగా గ్రామాల వార్డుల వారిగా రిజర్వేషన్ల జాబిదా అంటించాలన్నారు. నామినేషన్ కేం ద్రాలకు వంద మీటర్ల పరిదిలో ఎవరూ గుంపులుగా రాకుండా చూసుకో వాలని రిటర్నింగ్ అధికారితో పాటు సహాయక రిటర్నింగ్ అధికారులక పలు సలహాలు సూచనలు అందజేసారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో మండల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తెలకపల్లి మండలంలోని 7 క్లస్టర్లలో 28 గ్రామ పంచాయతీల్లో 28 సర్పంచ్ ఎన్నికలు,260 వార్డులకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేలా అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పక్కగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, శనివారంతో మొదటి విడత ఎన్నికలకు ముగియనున్న నామినేషన్ల ప్రక్రియ అనంతరం నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ మాట్లాడుతూ .గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన పారదర్శకమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత పోలీసుల దేనని జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి సూచించారు. ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా పని చేయాలని పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు.ఎన్నికల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. ఎన్నికల ప్రక్రియను భంగ పరచాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పెట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు ఎస్పి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జాకీర్ అలీ, ఎంపీడీవో తరుణ్, ఎంపీఓ వెంకటేష్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎస్సై నరేష్, కోటేశ్వరరావు, ఆయా గ్రామ పంచాయతీల రిటర్నింగ్ అధికారులు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సమాజ ఐక్యతకు
# నూతన కమిటీ బలమైన పునాది: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ నవంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )** శ్రీ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం మహబూబ్ నగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముందుగా ఎమ్మెల్యే శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సమాజం శతాబ్దాలుగా కళా నైపుణ్యం, సేవా భావం, క్రమశిక్షణతో సమాజ అభివృద్ధికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సేవా దృక్పథంతో పాటు ఐక్యతే ప్రతి సమాజానికి బలమని, విశ్వబ్రాహ్మణులు తమ సంప్రదాయాలను కాపాడుకుంటూనే ఆధునికతతో ముందుకు సాగడం ఆదర్శనీయమని అన్నారు. సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నూతన కమిటీ కీలక పాత్ర పోషించాలని, బాధ్యతాయుతంగా పనిచేస్తే సమాజానికి దిశానిర్దేశక శక్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే యువతను విద్య, సాంకేతిక పరిజ్ఞానం, ఉపాధి అవకాశాల వైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, స్వయం ఉపాధి కార్యక్రమాలు, వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా ఆర్థికంగా బలపడాలని సూచించారు. పేదలు, నిరుపేద విద్యార్థులు, వృద్ధుల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆయన కోరారు. నూతన కమిటీ సమాజంలో సౌహార్దం, సమన్వయం పెంపొందిస్తూ, సంఘాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని, భవిష్యత్తులో విశ్వబ్రాహ్మణ సమాజం అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పాండా చారి , చిట్యాల రమేష్ చారి, శ్యాం చారి, శ్రీనివాసాచారి, యాదయ్య వారి నాయకులు పాల్కొండ బ్రహ్మయ్య చారి, ప్రభాకర్ చారి, నర్సింహా చారి, నారాయణ చారి, కృష్ణమాచారి మరియు యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జనసేనపార్టీ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ భేరి మోగించేందుకు కార్యకర్తలు సిద్ధంకావాలి: డాక్టర్ మణికంఠ గౌడ్





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** నేడు జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉ పముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,తెలంగాణ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు ఉమ్మడి పది జిల్లాల నాయకులతో తెలంగాణలో జరగబోయే స్థానిక ఎన్నికల సన్నదం కోసం తెలంగాణలో కూడా వార్డ్ మెంబెర్ సర్పంచ్ జడ్పీటీసీ ఎంపీటీసీ మున్సిపల్ కార్పొరేషన్ మరియు హైదరాబాద్ జి హెచ్ ఎం సి ఎన్నికలలో తెలంగాణ జనసేన పార్టీ పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని మరియు క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం మరియు క్రియాశీల సభత్వం పెంచాలని ప్రతి గ్రామంలో జన సైనికులు ఉన్నారని వారిని ఏకం చేసే విదంగా ప్రణాళిక రచించాలని మా అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించడం జరిగింది. కావున శనివారం హైదరాబాద్ లో జరగబోయే పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి రాష్ట్రా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని జిల్లాల ఇంచార్జ్ లు మండల అధ్యక్షులు క్రియా వాలంటీర్ లు జనసైనికులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరుగుతుంది కావున మన నారాయణపేట జిల్లా అన్ని నియోజకవర్గాల నుండి జనసేన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని డాక్టర్ మణికంఠ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు హనుమంతు, ఎండీ షోఫీ,రామన్ గౌడ్, గౌడి బాల్ రెడ్డి, శివప్రసాద్, భీంశేన్, భీమేష్, పరుశురాం, ఉమేష్, శివ, గౌడి రవీందర్ రెడ్డి, దేశ పీకే ప్రవీణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

యువత లక్ష్యాలు పెద్దవైతే

# బంగారు భవిష్యత్తువిద్యే విజయానికి దారి

– ఎమ్మెల్యే యెన్నం సందేశం – విద్యార్థులకు ఉచిత ఎప్సెట్ -నీట్ స్టడీ మెటీరియల్ పంపిణీ





**మహబూబ్ నగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో)** ఉన్నత లక్ష్యాల సాధన కోసం విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో కృషి చేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. 'మహబూబ్‌నగర్ ఫస్ట్' ఆధ్వర్యంలో పయనీర్ కార్యక్రమం భాగంగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత ఎప్సెట్ మరియు నీట్ శిక్షణ స్టడీ మెటీరియల్స్‌ను ఎమ్మెల్యే స్వయంగా పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పుస్తకాలతో స్నేహం చేసి క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయమే గమ్యం. చదువుపై నిర్లక్ష్యం చూపితే భవిష్యత్తులో కష్టాలు తప్పవు. విద్యే యువతకు అసలైన ఆయుధం" అని అన్నారు. గత సంవత్సరం ఎప్సెట్‌లో పయనీర్ విద్యార్థులు మొత్తం 114 ఉత్తమ ర్యాంకులు సాధించారని గుర్తుచేసిన ఎమ్మెల్యే, ఈ సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించి మహబూబ్ నగర్‌కి ప్రతిష్ఠ తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తో పాటు పలు కాంగ్రెస్ నాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా జరగాలి: జిల్లా కలెక్టర్ ఆదేశాలు

– అధికారులే ప్రజాస్వామ్య రక్షకులు







**మహబూబ్ నగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో)** పంచాయతీ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం ప్రతి అధికారి బాధ్యత అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో స్టేజ్%-%2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్యోపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ"ఎన్నికలు ఎంత చేసినా ప్రతిసారి కొత్త సవాళ్లు ఎదురవుతాయి. అందుకే అప్రమత్తత, క్రమశిక్షణ, నిష్పాక్షికత అత్యంత ముఖ్యం" అని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నికల ప్రక్రియలో ఏ అభ్యర్థికి, ఏ పార్టీకి పక్షపాతం ఉండకూడదని, ప్రజాస్వామ్య నమ్మకాల మీద ఏ విధమైన చెడు ముద్ర పడకుండా చూసుకోవాలని ఆదేశించారు. అధికారులు తమ పరిధిలోని గ్రామపంచాయతీలను ప్రత్యక్షంగా సందర్శించి పోలింగ్ ఏర్పాట్లు, స్టేషన్ల పరిస్థితి, సామగ్రి పంపిణీ ప్రక్రియను సమీక్షించాలని సూచించారు. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన, ఉపసర్పంచి ఎన్నికల నిర్వహణను నిబంధనలకు అనుగుణంగా క్రమబద్ధంగా చేయాలని ఆమె స్పష్టం చేశారు. గెలిచిన అభ్యర్థులకు ధృవీకరణ పత్రాలు జారీ చేయడంలో అలస్యం లేకుండా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ వెంకటరెడ్డి, ట్రైనీ జిల్లా పంచాయతీ అధికారి నికిత, డి ఎల్ పీ ఓ రామ్మోహన్, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, రతంగపాణిరెడ్డి, పాండురంగ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మాటే చట్టానికి బలం

– నూతన విత్తన చట్టంపై సూచనలు ఇవ్వాలని కలెక్టర్ పిలుపు

– నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు, రైతు హక్కుల పరిరక్షణ ప్రధాన లక్ష్యం






**మహబూబ్ నగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో)** భారత ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విత్తన చట్టం%-%2025 ముసాయిదాపై రైతులు, రైతు సంఘాలు, సేవా సంస్థలు తమ అభిప్రాయాలు తప్పనిసరిగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. దివిటిపల్లి రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన అవగాహన – అభిప్రాయ సేకరణ సదస్సులో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు, రైతుల అవసరాలు, విత్తన నాణ్యత సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ ముసాయిదా చట్టాన్ని రూపొందించింది. నకిలీ విత్తనాలు, నాణ్యత లోపం, రైతుల నష్టాలను పూర్తిగా అరికట్టడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం" అని తెలిపారు. విత్తన దిగుమతుల సరళీకరణ, నాణ్యత ప్రమాణాల నియంత్రణ, నేరాలకు శిక్షలు వంటి అంశాలు ఈ చట్టంలో పొందుపర్చబడ్డాయని అన్నారు."రైతు హక్కులే ఈ చట్టానికి కేంద్ర బిందువు. మీ అభిప్రాయాలు ప్రభుత్వం చేసే తుది నిర్ణయంలో కీలకం. అందుకే ప్రతి రైతు తన సూచనను ఇవ్వాలి" అని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ముసాయిదాలో మొత్తం 10 అధ్యాయాలు, 48 విభాగాలు ఉన్నట్లు వెల్లడించారు. పాత విత్తన చట్టం%-%1966 లోని లోపాలను సవరించిన తర్వాతే ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చినట్లు వివరించారు. ఈ సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రతినిధులు, రైతు సంఘాలు, ఎన్‌జీఓలు పాల్గొన్నారు.

# నడిగడ్డ ప్రాంతం అంటే ఎందుకు అంత చిన్న చూపు

– గద్వాల ప్రభుత్వ మెడికల్ కళాశాల సీట్లు 150కు పెంచాలి

– ప్రజా సంఘాల నాయకులు డిమాండ్




**గద్వాల (ప్రజా జ్యోతి) నవంబర్ 28:** గద్వాల మెడికల్ కళాశాల సమస్యల వలయం ప్రొఫెసర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్లు,ట్యూటర్లు,లేక మెడికల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు మెడికల్ కళాశాల సందర్శన సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో ఉన్న మెడికల్ కళాశాలు,మహబూబ్నగర్ మెడికల్ కళాశాలకు 220 సీట్లు,నాగర్ కర్నూల్ మెడికల్ కళాశాల కు 150,వనపర్తి మెడికల్ కళాశాలకు150 సీట్లు నడిగడ్డ ప్రాంతమైన గద్వాల కు కేవలం 50 సీట్లకే పరిమితం చేశారు అంటే ఇక్కడున్న పాలకులు ఇక్కడి ప్రజలపై ఎలాంటి వివక్ష చూపుతున్నారో దీన్ని బట్టి అర్థమవుతుంది అని అన్నారు.జిల్లా కేంద్రంలోని ఉన్న మెడికల్ కళాశాల ను సంఘాల చెరువును ఆనుకొని నిర్మించారు అభివృద్ధి అంటే ఇదేనా జిల్లా ప్రజలు అర్థం చేసుకోవాలి.విద్యార్థినీలు 64,బాలుర విద్యార్థుల 36 మంది ఉన్నప్పటికీ వారికి సరైన వసతి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు రాష్ట్రంలో మెడికల్ కళాశాలకు ప్రభుత్వమే బస్సులు కేటాయించినప్పటికీ గద్వాల్ లో ఉన్న మెడికల్ కాలేజీకి ఇంతవరకు బస్సులు కేటాయించలేదంటే నడిగడ్డ ప్రాంతం అంటే ఎందుకు ఇంత చిన్నచూపు అని మండపడ్డారు మెడికల్ కళాశాల విద్యార్థులకు సరైన రవాణా వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు శంకర ప్రభాకర్,సుభాన్,బీరెల్లి దానయ్య,జమ్మిచేడు కార్తీక్,నాగన్న,గోపాల్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఖాదర్ నామినేషన్‌తో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

**మహబూబ్‌నగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి ):** పోతన్‌పల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి పెరుగుతున్న సమయంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. నామినేషన్ కార్యక్రమానికి భారీగా గులాబీ శ్రేణులు ర్యాలీగా తరలివచ్చి శక్తి ప్రదర్శన చేశారు. నినాదాలు, బహిరంగ మద్దతుతో గ్రామం ఎన్నికల మూడ్‌లోకి వెళ్లిపోయింది.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్ పాల్గొని, అబ్దుల్ ఖాదర్ విజయం గ్రామాభివృద్ధికి దారి తీస్తుందని తెలిపారు. నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ అబ్దుల్ ఖాదర్, "ప్రజల సేవ కోసం, గ్రామాభివృద్ధి కోసం ఈ పోరులోకి వచ్చాను. అభివృద్ధి, పారదర్శక పాలన, యువత భాగస్వామ్యమే నా అజెండా" అని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలంగా పోటీ మైదానంలో ఉందని, స్థానిక ప్రజల్లో కూడా చర్చ నడుస్తోంది.



# పోలింగ్ కేంద్రాలు తనిఖీలు చేసిన అధికారులు

**కృష్ణ నవంబర్ 28 (ప్రజాజ్యోతి)** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కృష్ణ మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ విజయ,తహశీల్దార్ శ్రీనివాస్,ఎస్సై నవీద్ మండల పరిధిలోని క్లస్టర్లను, సరిహద్దులోని కృష్ణ బోర్డర్, గ్రామలలోని వివిధ పోలింగ్ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్రాథమిక సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, ర్యాంకేడ్లు, మరుగుదొడ్లు, శానిటేషన్ వంటి ఏర్పాట్లను ఆయన సమీక్షించారు.అదే విధంగా, పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు భద్రతా చర్యలు, చుట్టుపక్కల నిఘా, క్రమశిక్షణపై ప్రత్యేక సూచనలు చేశారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ, ప్రజలు భయపడకుండా, స్వేచ్ఛగా తమ ఓటును హక్కును వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది అని తెలిపారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రపంచానికి ఆదర్శం

– రైతులను కార్మికులను సంఘటితం చేసిన నాయకుడు – కులమత వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించారు – దళిత దండు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బచ్చలకూర బాలరాజు



కొల్లాపూర్ నవంబర్ 28 ప్రజా జ్యోతి పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్ విగ్రహం దగ్గర 135వ వర్ధంతి వేడుకలను హాయ్ అన్న విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర దళిత దండు అధ్యక్షుడు బచ్చలకూర బాలరాజ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. మాట్లాడుతూ తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే సామాజిక అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసిన జ్యోతిరావు గోవిందరావు పూలే జీవితం ప్రపంచానికే ఆదర్శం. అన్నగారిన అణిచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మ ధైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషిచేసిన మహనీయులు పూలే. విద్య వివక్ష పేదరికం ఆర్థిక అసమానత్వం నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారు కులమత రహిత సమాజ నిర్మాణానికి ఎనలేని కృషిచేసి సమాజం విద్య పరంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే బడుగు బలహీన వర్గాల జాతి అభివృద్ధి పడుతుందని ఆనాడే ఆ మహనీయులు చెప్పారు. కుల మత వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించేవారు వేదాలను పవిత్రంగా భావించడాన్ని పూలే వ్యతిరేకించాడు విగ్రహారాధనను ఖండించాడు1891లో ప్రచురించిన సార్వజనిక్ ధర్మపుస్తక్ మత సాంఘిక విషయాలపై పూలే అభిప్రాయాలను తెలియచేస్తుంది స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను పూలే విమర్శించాడు. సమానత్వం స్వేచ్ఛ ఐకమత్యంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించాడు 1853లో వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవాసదనం ప్రారంభించాడు ఈ తరహాలో ఒక భారతీ–య హిందువు ఒక సంస్థను ప్రారంభించడం అదే మొదటిసారి 1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చాడు1869లో పౌరోహిత్యం యొక్క బండారంలో పుస్తక రచన చేశాడు 1877లో సత్యశోధక సమాజం తరపున దీనబంధు వార పత్రిక ప్రారంభించాడు 1880లో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లోఖాండేతో కలసి రెట్కతులను కార్మికులను సంఘటితం చేసేందుకు ప్రయత్నించాడు 1873లో గులాంగిరి బానిసత్వం పుస్తకం ప్రచురించాడు. కార్యక్రమంలో సింగోటం మాజీ సర్పంచ్ వెంకటస్వామి. రబ్బర్ స్టాంపుల కర్నే వెంకటస్వామి.మల్లెల వెంకటస్వామి. నరసింహ తదితరులు పాల్గొన్నారు.


## జ్యోతిరావుపూలే స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

– కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు



కొల్లాపూర్ నవంబర్ 28 ప్రజాజ్యోతి పెంట్లవెల్లి మండలంలోని జటప్రోలు గ్రామంలో శుక్రవారం నాడు కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు ఉన్న జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలను మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి నినాదాలు చేశారు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు మాట్లాడుతూ. జ్యోతిరావు పూలే కుల వ్యవస్థ లేనటువంటి సమ సమాజం రావాలని సమాజంలో అందరూ సమానంగా ఉండాలని బాలికలకు చదువు చెప్పినటువంటి గొప్ప మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు.స్త్రీల హక్కుల కోసం సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాటం మొట్టమొదటిసారిగా బ్రాహ్మణులు లేకుండా వివాహాలు జరిపించిన గొప్ప సంఘసంస్కర్త ఆయన స్ఫూర్తితో కుల వివక్ష అంతం కావాలని సమ సమాజం రావాలని మతోన్మాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను కాపాడుకుంటామని స్వేచ్ఛ సమానత్వం హక్కులకై పోరాటం చేస్తామని అన్నారు కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం వీరికి కులాంతర వివాహితుల రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకు పోరాటాల నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఈశ్వరయ్య జంబులు నరసింహ శంకర్ వెంకటేష్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా నిధికి రూ.5 లక్షల భారీ విరాళం



మహబూబ్ నగర్ నవంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర నగర భవిష్యత్తును విద్యా వెలుగులతో ప్రగతిపథంలో నడిపేందుకు చేపట్టిన మహబూబ్ నగర్ విద్యా నిధికి మద్దతు వెల్లువ కొనసాగుతోంది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కౌకుంట్ల చంద్రమౌళి రూ.2 లక్షల విరాళం అందించగా, వారి కుటుంబ సభ్యులు కౌకుంట్ల అంజమ్మ, కౌకుంట్ల వెంకటరమణ, కౌకుంట్ల వందన ఒక్కొక్కరు ఒక్కో లక్ష రూపాయలు విరాళంగా అందించారు. మొత్తం రూ.5 లక్షల చెక్కులను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వీకరించారు. విద్యా నిధికి విరాళం అందించిన సందర్భంగా కౌకుంట్ల చంద్రమౌళి మాట్లాడుతూ, "ఎమ్మెల్యే విద్యా అభివృద్ధికి చేసిన కృషి నాకు ప్రేరణ. సమాజానికి శాశ్వతంగా ప్రయోజనం చేకూర్చేది విద్యే. అందుకే ఈ విరాళం ద్వారా పేద విద్యార్థుల భవిష్యత్తుకు నా వంతు సహకారం అందిస్తున్నాను" అన్నారు. తదుపరి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "మన చేతుల్లో ఉన్న గొప్ప సేవ అవకాశాలలో విద్యకు చేయూత ముఖ్యమైనది. పుస్తకం ఒక చేతిలోకి వెళ్తే ఆ కుటుంబానికి ఆశ, సమాజానికి దారి, దేశానికి బలం లభిస్తుంది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌకుంట్ల కుటుంబ సభ్యులను ఆయన అభినందిస్తూ, నగర వ్యాపారవేత్తలు, వైద్యులు, పారిశ్రామికవేత్తలు, విద్యావంతులు ముందుకొచ్చి మహబూబ్ నగర్‌ను తెలంగాణలోనే విద్యా ప్రగతికి ప్రతీకగా నిలిపేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ విద్యా నిధి ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆపే పరిస్థితిలో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు



కొల్లాపూర్ నవంబర్ 28 ప్రజా జ్యోతి పట్టణ కేంద్రం పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ సెంటర్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయన ఆశయాల సిద్ధాంతాలలో నడవాలని ప్రిన్సిపల్ డాక్టర్ మార్కు పోలోనియస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా జరిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మార్క్ పోలోనియస్ మాట్లాడుతూ.మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలోని స్త్రీల పైన వివక్షత అణగారిన వర్గాల పైనవిద్య మరియు సాంఘిక రుగ్మతల గురించి వివరించారు మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కి గురువుగాఆయన బోధించారని ప్రసంగానే వివరించారు. కార్యక్రమాన్ని డాక్టర్ పుట్టశ్రీనివాసులు. అధ్యాపకులు. బోధనేతరసిబ్బంది విద్యార్థులు వారితోపాటు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ పెంపు కోసం వినతి పత్రం సమర్పణ



మహబూబ్ నగర్ నవంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి మరియు డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ బీసీల రిజర్వేషన్ల పెంపుపై వినతి పత్రం సమర్పణ జరిగింది. వీటిలో ప్రస్తావించినట్లు, బీసీలకు 42% రిజర్వేషన్లు కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్, కామారెడ్డి మేనిఫెస్టో ప్రకారం మంజూరు చేయబడ్డాయి. అయితే, స్థానిక సంస్థల ఎన్నికల్లో 17.83% రిజర్వేషన్లు మాత్రమే వర్తించడంతో, కాంగ్రెస్ పార్టీ తరఫున జనరల్ కేటగిరీ స్థానాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని వినతి పత్రం ద్వారా కోరారు. వినతి పత్రాన్ని అందుకున్న ఎమ్మెల్యే మరియు డిసిసి అధ్యక్షులు సానుకూలంగా స్పందిస్తూ, 50% పైగా రిజర్వేషన్లను బీసీలకే ప్రాధాన్యం ఇవ్వడానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైత్రి యాదయ్య, రాచాల మురళి, నాచా శ్రీనివాస్, బాల గోపి, చందు తదితర నాయకులు పాల్గొన్నారు.



# రైతుల ధాన్యం కొనుగోలుకు మెరుగైన సదుపాయాలు

## – రైతుల ఖాతాల్లో వేగంగా జమ – అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్ నవంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )** రైతులకు సదుపాయాలు కల్పించి, వారి ఖాతాల్లో రద్దీ లేకుండా డబ్బులు జమ అయ్యేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ అధికారులు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, పారదర్శకంగా నిర్వహించాలని కూడా సూచించారు.అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లతో వెబెక్స్ సమావేశం నిర్వహించి, ఇప్పటి వరకు 6376 రైతుల నుంచి 35,319 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి 39 కోట్ల రూపాయలు 2860 మంది రైతుల ఖాతాల్లో జమ చేసిన వివరాలు తెలిపారు. అదనంగా, 78 రైతుల ఖాతాల్లో బోనస్ 21.67 లక్షలు జమ చేయబడినట్లు తెలిపారు. రాబోయే రెండు మూడు రోజుల్లో 991 రైతులకు బోనస్ 2.94 కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుందని వెల్లడించారు. సమ్మేళనంలో కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లకు తక్షణం ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని, బ్యాంక్ ఖాతాల్లో మద్దతు ధర వేగంగా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. గన్నీ బ్యాగుల కోసం అవసరమైన ఇండెంట్లు ముందుగానే పంపడం, సరఫరాను సమయానికి పూర్తి చేయడం, ఖాతాలను సక్రమంగా నిర్వహించడం అవసరమని సూచించారు. ఏవైనా లోపాలు గమనించినట్లయితే పిపిసి కేంద్రాలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టే అవకాశముంది అని హెచ్చరించారు. బిజీ లు సమర్పించిన మిల్లులకే ధాన్యం ట్యాగింగ్ ఇవ్వాలని, ఏ విధమైన ధాన్యం మిల్లుల్లో ప్రవేశించరాదు అని డి సి ఎస్ ఓ కు స్పష్టంగా ఆదేశించారు. ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా, పిపిసి లలో సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని మధుసూదన్ నాయక్ చెప్పారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ నర్సింహులు, జిల్లా పౌరసరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ డీ ఎం రవి నాయక్, జిల్లా సహకార అధికారి కృష్ణ, డిపిఎం, ఏ పీ ఎం లు, పీ ఏ సీ ఎస్ సీ ఈ ఓ లు, సీసీ లు పాల్గొన్నారు.

# గోవర్ధనగిరి గ్రామంలో ప్రజానాట్యమండలి నూతన గ్రామ కమిటీ




**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో ప్రజానాట్యమండలి నూతన గ్రామ కమిటీ 16మంది సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి యం డి మహబూబ్ సాని మాట్లాడుతూ శుక్రవారం రోజు ఎన్నుకోబడిన గ్రామకమిటి ప్రజానాట్యమండలి ఆశయాలను సాధించండంలో ప్రతి సభ్యుడు కట్టుబడి ఉండాలని నాయకులు మాట్లాడే మాటలకన్న గాయకులు పాడే పాటకు ప్రజలు చైతన్యవంతులవుతారని ప్రజానాట్యమండలి కళాకారులు ఎల్లప్పుడూ ప్రజల పక్షం ఉండాలని తమ ఆట, పాట,మాట అనేది పాలకులను ప్రశ్నించే విధంగా ప్రతి సభ్యుడు ఎదగాలని ఆయన నూతనంగా ఎన్నుకోబడిన ప్రజానాట్యమండలి గ్రామకమిటి సభ్యులను సూచిస్తూ ఆనాడు బండెనకబండిగట్టి పదహారు బండ్లు కట్టి ఏబండ్లె వస్తావు కొడుకో నైజాము సర్కరోడ అని రాసి పాడిన బండి యాదగిరి పాటకు ఆ నాటి తెలంగాణ ప్రజలు చైతన్య వంతులై తిరగబడి నిజాం ప్రభుత్వానికి గోరికట్టడంలో పాటే ప్రముఖపాత్ర పోషించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు మొట్టమొదటి సారిగా ప్రజానాట్యమండలి 1943 లో ఆవిర్భవించిందని ఆనాటి నుంచి ఈనాటి వరకు ప్రజల పక్షాన నిలబడి పాడుతూ,ఆడుతూ నిత్యం ప్రజలను చైతన్యం చేస్తూ వస్తుందన్నారు, కమ్మరి కొలిమి, కుమ్మరి చక్రం,జాలరిపగ్గం,సాలెలమగ్గం, సహస్ర వృత్తుల సమస్త చిహ్నం శ్రమైక్యజీవనసౌందర్యానికి సమానమైనది లేనేలేదోయ్ అన్న మహాకవి శ్రీశ్రీ చెప్పిన చారిత్రక సత్యాన్ని వెలుగెత్తి చాటుతూ గొంతెత్తి నినదిస్తూ ప్రజానాట్యమండలి ముందుకు సాగుతుందని ఆయన నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు తెలియపరిచారు అంతేకాకుండా ప్రజాకళాకారుడు క్రమశిక్షణతో మెలగాలని పేద, గొప్ప తేడాలన్నవి లేకుండా కులం, మతం,ప్రాంతీయ బేధాలు లేకుండా ప్రజలకు ఆదర్శవంతులుగా ఉండాలని ఆయన కోరారు,నూతన గ్రామకమిటిలో అధ్యక్ష, కార్యదర్శులు గా యం,డి అయాన్ మరియు భాను ప్రసాద్ లు ఎన్నికయ్యారు సహాయ కార్యదర్శులు గా కిరణ్ మరియు గణేష్ ఉపాధ్యక్షులుగా కార్తిక్ మరియు ప్రకాష్ లు ఎన్నికయ్యారు కమిటి సభ్యులుగా. 1)బి.కృష్ణయ్య 2) ఎం.డి అహ్మద్ పాషా 3)బి.సురేష్ 4) జగదీశ్ 5) ఖాసీం 6) ప్రవీణ్ 7) షబ్బీర్ 8) చరణ్ 9)శివ10) ఈశ్వర్

# నూతన డిసిసి అధ్యక్షుడికి జిల్లా క్లబ్ ఘన సన్మానం

**మహబూబ్ నగర్ నవంబర్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )** నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన సంజీవ్ ముదిరాజ్ ను శుక్రవారం జిల్లా క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఆయనను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు నేతలు సంజీవ్ ముదిరాజ్ డిసిసి అధ్యక్షుడిగా ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆయనను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు నేతలు సంజీవ్ ముదిరాజ్ డిసిసి అధ్యక్షుడిగా ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సీమ నరేంద్ర, సంయుక్త కార్యదర్శులు శంకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కోశాధికారి రామచంద్రారెడ్డి, ఈసీ మెంబర్స్ నరేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, ధ్రువ్ బాదిమి, ఆంజనేయులు, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

